పల్లెల్లో హోరెత్తిన సంక్రాంతి సందడి

విశాలాంధ్ర - పొందూరు : ఆధ్యాత్మిక పరిఢవిల్లే పొందూరు పరిసర ప్రాంతాల్లో సంక్రాంతి శోభ అలముకుంది. హరిదాసుని భజన కీర్తనలు, వేకువ జామున పురవీధుల్లో మేల్కొలుపుల భక్తి గీతాలు ప్రజలను మేల్కొల్పుతుంది. చల్లని హిమ మంచుపడుతున్నా భక్తులు భజన కీర్తనలతో "తెల్లాని నామాము నల్లని రూపము మేలుకో కృష్ణ" అంటూ పాడిన కీర్తనలుకు మహిళలు వీధిలోకొచ్చి ఆనందోత్సవముగా పాల్గొంటున్నారు. భక్తిశ్రద్ధలతో మహిళలు వేకువ జామున నుండి దేవ దేవుడైన శ్రీకృష్ణ పరమాత్మ ని స్మరించుకొంటూ దేవాలయాల్లో అలపించిన భక్తి గీతాలు భక్తులను ఆకటుకుంటున్నాయి. వల సేళ్ళివచ్చిన ప్రజలంతా తమ కుటుంబాలకు కొత్త వస్త్రాలు కొనుక్కుని ప్రేమభిమానంతో సంక్రాంతి సందడులు చేస్తున్నారు. పురవీధుల్లో పిండివంటల గూమగుమలు, పిల్ల పాపలతో సందడి అలముకుంటుంది. కొత్త వస్త్రాల కొనుగోలు, పురవిధుల్లో ముగ్గులు, కన్నవారింటికి ఆడపడుచులు అడుగు పెట్టడంతో కొత్త శోభ అలమకుంది. వేకువజామున తొలి కోడి కూసిన లగైతూ ప్రారంభమైన పిల్లల ఆటపాటలు, ఆడపడుచుల పిండివంట సందడి, ఆకాశ పురవీధుల్లో గాలిపగడల సందడి ప్రారంభమైంది.

కరకవలసలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - జలుమూరు : మర్రివలస సచివాలయం పరిధి కరకవలస గ్రామంలో గురువారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్య మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్న పేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్‌తోపాటు పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ హాజ రయ్యారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందు తున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధి దారులను అడిగి తెలుసు కున్నారు. సంక్షేమ పథకాల బుక్లెట్లను లబ్ధిదారులకు అం దించారు. ఈ కార్య క్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జలు మూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీలో బీసీలకు అన్యాయం

ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర - సోంపేట : నా బీసీలు, నా ఎస్టీలు, నా ఎస్సీలు అంటూ నిత్యం వేదాలు వల్లించే ముఖ్యమంత్రి జగన్ పార్టీలో బీసీ నేతలకు అన్యాయం, అవ మానం జరుగుతుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన సోంపేట మండలం, మాకన్న పురంలో మండల టీడీపీ అధ్యక్షులు మద్దిలి నాగేశ్వరరావుతో పాటు విలేకరులతో గురు వారం మాట్లాడారు. పార్టీలో పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల ముందు బీసీ నాయకులు బానిసలుగా తలవంచు కోవాల్సి వస్తుందని అన్నారు. మరికొద్ది రోజుల్లో చాలా మంది బీసీ నేతలు వైసీపీని వీడనున్నారని అన్నారు. రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు ద్వారా డబ్బులు అందజేస్తున్నట్లు జగన్ చెబుతు న్నప్పటికీ అందుకు భిన్నంగా ప్రజలు బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరాడ చంద్రమోహన్, చిత్రాడ శ్రీనివాస్, రెల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంని కరువు జిల్లాగా ప్రకటించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఈ యేడాది జిల్లా రైతాంగం కి తీవ్ర నష్టం జరిగిందని, సకాలం లో వర్షాలు లేక కొంత, అకాల వర్షాల తో మరికొంత పంట నష్టం జరగటం తో రైతులకు పెట్టుబడి కూడా రాని పరిస్తితి ఏర్పడిందని, శ్రీకాకుళం జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు పంట నష్ట పరిహారం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ కోరారు. స్థానిక ఎన్ అర్ దాసరి క్రాంతి భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కరువు పరిస్థితులకు నిదర్శనం బస్టాండ్, రైల్వే స్టేషన్ లలో వలస వెళుతున్న జిల్లా వాసులు అని, జిల్లాల్లో ఉపాధి లేక ఇతర ప్రాంతాలు వలసలు వెలుతున్నారన్నారు. రైతు ల పరిస్తితి కులీ లకన్నా హీనంగా తయారయ్యిందని, వెంటనే జిల్లా రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం 200 రోజులు పని కల్పించి, కనీసం రోజు కులీ రూ. 600 ఇవ్వాలని అప్పుడే జిల్లా నుంచి కొంత వరకైనా వలసలు తగ్గుతాయన్నారు. జీడి రైతుల పరిస్తితి అధ్వానంగా ఉందని, చీడ పీడల తో పంట దిగుబడి తగ్గడం ఒకటయితే మరీ తక్కువ రేటు ఇచ్చి వ్యాపారులు రైతులను దగా చేస్తున్నారని, 80 కేజీల జీడి పిక్కల బస్తాకు కనీసం రూ. 16 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం పట్టించు కొక పోవడం దారుణం అన్నారు. జీడి పంటకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్వహణ సరిగా లేక వంశధార నీరు చివారు భూములు కు అందడం లేదని, ప్రాజెక్టులను పూర్తి చేసి, మరమ్మత్తు లకు నిధులు కేటాయించి సాగు నీటి కాలువలను బాగు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సామాన్య ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతు న్నారని, నిత్యావసరాల ధరలు ఆకాశానికి అంటా యని, అది చాలదు అన్నట్లు అధిక విద్యుత్ చార్జీల భారం కూడా సామాన్యుల నడ్డి విరుస్తుంది అన్నారు. వెంటనే ధరలను అదుపు చేసి, విద్యుత్ చార్జీల ను తగ్గించాలని కోరారు. పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ నే అమలు చెయ్యాలని అంగన్వాడీ వర్కర్స్ ధర్నా చేస్తుంటే వారి మీద ఎస్మా చట్టం ప్రయోగించడం దారుణం అని, వెంటనే అంగన్వాడీ వర్కర్స్ డిమాండ్ లను అమలు చెయ్యాలని కోరారు. ప్రజా సమస్యల మీద అన్ని వర్గాలను కలుపుకొని ఉమ్మడి పోరాటాలు చేస్తామని, ప్రతీ పోరాటానికి సీపీఐ మద్దతు ఉంటు ందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లు లండ వెంకటరావు, గురుగు బెల్లి రాజేశ్వర రావు, సీపీఐ శ్రీకాకుళం నగర కార్యదర్శి, సహాయ కార్యదర్శి లు డోల శంకరరావు, కొమర భాస్కర రావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. యుగంధర్, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయాలి

సిక్కోలు జానపద కళా జాతరలో రాష్ట్ర మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర - పలాస : మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయాలని, దానికి సిక్కోలు జానపద కళా వేదిక ద్వారా కృషి చేయాలని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. జానపద సాహిత్య కళా వేదిక ఆధ్వర్యంలో గురువారం మండలం గురుదాసుపురం గ్రామంలో సిక్కోలు జానపద కళా జాతర నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తగ్గించడం కోసం పీడత ప్రజలు ఆర్థిక సమానత్వం సాధించడం కోసం తద్వారా సమాజంలో సమానత్వం సిద్ధించడం కోసం కొంతమంది కలం పట్టారని, మరో కొంతమంది కలంతో పాటు కత్తి కూడా పట్టారని, అలాంటి ప్రాంతంలో పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మరుగున పడిన కళారూపాలు ప్రపంచానికి పరిచయం చేయాలని అన్నారు. ఈ ప్రాంతానికి అనేక మంది కళాకారులను తీసుకొని వచ్చి వారిని ఆదరించడం కష్టతరమైనా విషయమని, అయినా కళా జాతర విజయవంతం చేసేందుకు చేస్తున్న సభ్యుల కృషిని అభినందించారు. ప్రతి ఏడాది సంక్రాంతి ముందు కళా జాతర వంటి కార్యక్రమాలు కొనసాగించడం హర్షనీయమన్నారు. మరుగున పడిపోతున్న కళలను భావి తరాలకు తెలియజేసే ప్రయత్నం చేయడం ఎంతో ఆనందమన్నారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కార్యక్రమానికి తెర వెనుక తెర ముందు సహాయ సహకారాలు అందించడం తన భాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన సంఘ సభ్యులను అభినందించారు. కళా జాతర నిర్వహించేందుకు శాశ్వత భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నానని, ఆ స్థలాన్ని సభ్యులే గుర్తించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా కళా జాతర నిర్వహించడం శుభసూచికమన్నారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా మాట్లాడుతూ ఉద్దాన ప్రాంతంలో జానపద కళలను పరి రక్షించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని, తనవంతుగా గ్లో సంస్థ తరుపున 10వేల రూపా యలు, అలాగే టీడీపీ నాయకులు జి.కె.నాయుడు పదివేల రూపాయలు సంస్థకు విరాళాల రూపంలో అందజేశారు. కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మందస ఎంపిపిలు డొక్కరి దానయ్య, వజ్రపుకొత్తూరు ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, కుమార్ నాయిక్, రాపాక జానకిరావు, దాసరి తాతా రావు, డా.వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్సిటీ సభ్యులు బత్తిన లక్ష్మణ్, పాలిన శ్రీనివాసరావు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, గురుదాసుపురం సర్పంచ్ కుత్తుం రూపావతి, టీడీపీ మండ లాధ్యక్షులు లక్ష్మణకుమార్, రాపాక ధనరాజు, కుత్తుం వినోద్‌కుమార్, కిక్కర ఢిల్లీరావు, సొర్ర ఢిల్లీరావు, ఎస్.ప్రేమ్, దున్న తారకేశ్వరరావు, ఎం.దేవరాజు, దున్న రామారావు, క్రిష్ణారావులు పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ బి ఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ భోగి మంటలను వెలిగించి ప్రారంభించారు. కళాశాల మొత్తం విద్యార్థినిల కోలాహలంతో మార్మోగింది. సంబరాల్లో భాగంగా రంగోలి, పాటల పోటీలు, సాంప్రదాయ వస్త్ర ధారణ నిర్వహించి గెలుపుపొందిన వారికీ బహుమతులను ప్రదానం చేశారు. చక్రవర్తి మాట్లాడుతూ మన ప్రతి పండగలో సైన్స్ దాగి ఉందని ఇలాంటి పండగల గురించి క్షుప్తంగా విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. శివ శంకర్ మాట్లాడుతూ సంక్రాంతి అనేది మన సంస్కృతిలో అతి ముఖ్యమైన పండగని మరీ ముఖ్యంగా మన రైతుల పండుగని, నేటి యువత ఇలాంటి సంస్కృతీ సంప్రదాయాలను పాటించి భావితరాలకు మార్గదర్శి కలుగా అవ్వాలని ఆకాంక్షించారు. నేటి ప్రపంచీ కరణ వలన పల్లెటూళ్ళు కనుమరుగు అవుతు న్నాయని ఇలాంటి సంక్రాంతి సందర్భ ములలో పల్లెటూళ్ళ ప్రాముఖ్యత తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ మజ్జి శ్రీనివాస రావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినిలు ఆనందంగా పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా 'కొన్న'

విశాలాంధ్ర - నరసన్నపేట : భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొన్న శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఏఐ వైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక కావటం పట్ల ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మొజ్జాడ యుగంధర్ అభినందనలు తెలియచేశారు.

జగన్ ముద్దు... కిరణ్ వద్దు

విశాలాంధ్ర - రణస్థలం : ఎచ్చెర్ల నియోజకవర్గంలోని లావేరు మండలం తాళ్ళవలసలో వైకాపా అసమ్మతి వర్గం మీడియా సమావేశాన్ని నిర్వ హించింది. ఈ సందర్భంగా పలువురు వైకాపా నేతలు మాట్లా డుతూ... జగన్ ముద్దు కిరణ్ వద్దు అంటూ స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 120 పంచా యతీలు ఉన్నాయని, ప్రస్తుత ఎమ్మెల్యే కిరణ్ కుమార్ కు వైకాపా అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ ఇస్తే దాదాపుగా 60 పంచాయతీల్లోని వైకాపా ద్వితీయ శ్రేణి నేతలు మూకు మ్మడిగా పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చ రించారు. కిరణ్ కుమార్ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి తమకు అన్ని విధాలుగా నష్టమే జరిగిందని వాపో యారు. ఈ కార్యక్రమంలో లావేరు మండల వైకాపా సీనియర్ నాయకులు లుకలాపు అప్పల నాయుడు, బురాడ చిన్నారావు, జరుగుళ్ల శంకరరావు పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించిన కృష్ణదాస్

విశాలాంధ్ర - జలుమూరు : మండలం శ్రీముఖ లింగం గ్రామంలో రూ. 21.80 లక్షల నిధులతో చేపట్టిన రైతు భరోసా కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు, నరస న్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలుమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తవితమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మామిడి శ్రీకాంత్

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం మహసింగి గ్రామానికి చెందిన అల్లు తవితమ్మ ఇటీవల మృతి చెందింది.ఆమె కుటుంబాన్ని రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మెన్ మామిడి శ్రీకాంత్ గురువారం పరా మర్శించారు. తవిట మ్మ మృతికి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట ఎ.ఎం.సి మాజీ ఛైర్మెన్ గోగుల మాధవి వరప్రసాద్ నాయుడు వైసీపీ నాయు కులు పున్నింటి రామారావు నాయుడు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాకారుడు మృతి

విశాలాంధ్ర - మందస : మండలం కిల్లోయి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొంకడా పుట్టి పంచాయితీ సియా లుట్టి గిరిజన గ్రామానికి చెందిన ఆడు దాం ఆంధ్రా క్రీడాకారుడు సవర ఉమాపతి (34) మృతి చెందాడు. ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో పాల్గొనేందుకు మందస వచ్చి తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కిల్లోయి గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఉమాపతికి తీవ్ర గాయాలు కావడంతో అత్యవసర చికిత్స కోసం పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల్లో పాల్గొన్న ఉమాపతి గంటల్లోనే ప్రమాద రూపంలో దుర్మరణం పాలవ్వడంతో కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. ఈ సంఘటనపై మందస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్వీఆర్ కళాశాలలో 'సంక్రాంతి' సంబరాలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ఎల్వీఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, లక్ష్మీ ప్రసన్న ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ సంబరాల కార్యక్రమంలో ఆమె విధ్యార్ధులకు సంక్రాంతి యొక్క విశిష్ఠతను వివ రించారు. అనంతరం విధ్యార్ధులు కోలాటం, ముగ్గుల పోటీ, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాల్లో తమ ప్రతిభ కనబర్చారు. అలాగే హరిదాసు వేషధారణలో విధ్యార్ధులు పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సంధర్భంగా విధ్యార్ధులు స్వాత్విక ఆహారం తీసుకుంటే ప్రజలకు ఎన్ని లాభాలో వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విధ్యార్ధులకు కళాశాల యాజమాన్యం బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు, ఏ.డి, జి.వి.జగన్నాధం, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను నమ్మించి నట్టేట ముంచిన ప్రభుత్వం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఎన్నికలకు ముందు పాదయాత్రలో పక్క రాష్ట్రం కంటే వెయ్యిరూపాయిలు ఎక్కువగా అంగన్వాడీలకు వేతనం ఇస్తామని గొప్పలు చెప్పిన జగన్ ఆ మాట తప్పడమే కాకుండా ఇచ్చిన హామీ గురించి అడుగుతుంటే వారిపై కక్ష సాధింపులకు పాల్పడు తున్నారని సిఐటియు జిల్లా నాయకులు హనుమంతు ఈశ్వరరావు, అంగన్వాడీ సంఘ నాయకురాలు దుంపల సుదర్శన్‌లు అన్నారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పెరిగిన ధరలకు అనుగుణంగా తమకు వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ఇళ్ళయందు వృద్దులు, పిల్లలు, భర్తలను వదలి తమ కొర్కెలని పరిష్కరించాలని సమ్మె నిర్వహిస్తుండగా ఒక్క ఎంఎల్ఏ కానీ, ఎమ్మెల్సీ కాని, మంత్రులుగాని మాగోడు పట్టించుకున్న పాపాన పోలేదని వాపెతున్నారు. ఇంతేకాక గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందంగా మాపై ఎస్మా చట్టం ప్రయోగించి మమ్మలను భయభ్రాంతులకు గురిచేయడం సబబేనా.. ఇకనైనా మాయొక్క కనీస కోర్కెలు పరిష్కారించాలని అంగన్వాడి కార్యకర్తలు తమ యొక్క గోడు వెళ్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యం కోసమే ఆడుదాం ఆంధ్ర : ముద్దాడ బైరేగినాయుడు

విశాలాంధ్ర - పోలాకి : నేటి యాంత్రిక జీవనంలో ఆరోగ్యం పెంపొందించుటకు మెరుగైన ఆరోగ్యం కోసమే ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమం ప్రారంభించినట్లు మండల పరిషత్ అధ్యక్షులు ప్రతినిధి పరిషత్తు ముఖ్య సలహాదారులు ముద్దాడ బైరేగినాయుడు అన్నారు. గురువారం కోడూరు జిల్లా పరిషత్ ప్రాంగణంలో జరిగిన క్రికెట్ క్రీడా పోటీలలో పలు వురు క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. క్రీడల పట్ల ఆసక్తినితెలుసుకున్నారు. భవిష్యత్తు యువతదేనని క్రీడల పట్ల ఆసక్తిని పెంచి విజయం కోసం కృషి చేయాలని అన్నారు. బుధవారం నుండి పోలాకి ఊరజాం రాజారాంపురం కోడూరులో క్రీడ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్య క్రమంలో సచివాలయం ఉద్యోగులతో పాటు వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు కనితి కృష్ణారావు పార్టీ మండల యువజన అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు చింతాడ ఉమామహేశ్వరరావు ఎస్సి సెల్ అధ్యక్షులు లక్ష్మణరావు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయాలి : న్యాయవాదుల నిరసన

విశాలాంధ్ర - ఆమదాలవలస : నూతనంగా ప్రవేశపెట్టిన ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను తక్షణమే రద్దు చేయాలని న్యాయ వాదులు ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశా రు. రాష్ట్ర ప్రభుత్వం టైటిల్ యాక్ట్ 20 23 అమలు చేసినందుకు నిరసనగా జిల్లా బార్ అసోసియేషన్ పిలుపుమేరకు గురువారం కోర్టు వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి భాయ్ నేతృత్వంలో న్యాయవాదులు ప్రభుత్వంపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. చట్టంలోని ప్రొవి జన్స్‌లో పేర్కొన్న అంశాల లిటిగెంట్ న్యాయ వాదులకు చెంపపెట్టు లాంటిదని అన్నారు. సివిల్ కోర్టు పరిధి నుండి పూర్తిగా లిటిగేష న్ను తప్పించి ప్రభుత్వమే ప్రత్యేక అధికారిని నియమించి లిటిగెంట్, పబ్లిక్ యొక్క ఆస్తిపై హక్కులను పరిష్కరించే అవకాశం కల్పించా రని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన చట్టంలో స్థానికంగా ఉన్న సివిల్ కోర్టు లకు పరిధి లేకుండా చేసి హైకోర్టుకు మాత్రమే అవకాశం కల్పించినట్లు చట్టంలో పేర్కొనడం దురదృష్టకరమని ఆవేదన చెందారు. తక్షణ మే ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ జూనియర్ న్యాయ వాదులు పి వరాహ నరసింహులు, జి ప్రభా కర్ రావు, తమ్మినేని అన్న నాయుడు, సీతా రాం, రాజేశ్వరరావు, మోహనరావు, అచ్చెన్నాయుడు తదితర న్యాయవాదులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయస్థాయి యువజనోత్సవాలకు ఉన్నతి డాన్స్ అకాడమీ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - కవిటి : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జనవరి 12 యువజన దినోత్సవం సందర్భంగా జాతీయస్థాయి యువజన ఉత్సవాలు మహారాష్ట్రలోని నాసిక్‌లో నిర్వ హిస్తున్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి యువజనోత్స వాలలో జానపద నృత్యం వ్యక్తిగత విభాగంలో కవిటికి చెందిన ఉన్నతి డాన్స్ అకాడమీకి చెందిన విద్యార్థి కడియాల సాయి నితీష్ ప్రథమ స్థానం సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.గత 13 ఏళ్లుగా యువజన ఉత్సవాలలో తన సత్తా చాటుతున్న ఉన్నతి డాన్స్ అకాడమీ ఈ సంవత్సరం జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఉన్నతి డాన్స్ అకాడమీ డైరెక్టర్ శర్మప్రసాద్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియ విజయ సాయిరాజ్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే దాక్టర్ బెందాళం అశోక్ బాబు, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఉషోదయ సంఘ అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్, పి.బి.ఎల్.కే.ప్రసాద్, పి.బి.కే. శర్మ, కే.సాయి నితిష్ లను మిగతా సభ్యులను అభినందించారు.

టెన్నికాయిట్ జాతీయ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ

విశాలాంధ్ర - పలాస : పలాస జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న 47వ జాతీయ టెన్నికాయిట్ పోటీల్లో పురుషులు, మహిళా క్రీడాకారులు పాల్గొని తమ సత్తాను చాటారు. రెండో రోజు గురువారం పురుషుల విభాగం క్వాటర్ ఫైనల్ టెన్నికాయిట్ విభాగంలో ఒడిస్సాపై తమిళనాడు జట్టు, తెలంగాణపై కేరళ జట్టు, మహారాష్ట్రపై పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌పై కర్ణాటక జట్లు విజయం సాధించింది. అలాగే మహిళా విభాగంలో క్వారట్ ఫైనల్ పోటీల్లో పశ్చిమబెంగాల్‌పై తమిళనాడు జట్టు, తెలంగాణపై మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌పై కేరళ జట్టు, కర్ణాటకపై పాండిచ్చేరి జట్లు విజయం సాధించింది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ఫ్లెడ్‌లైన్స్ వెలుగుల్లో జరిగిన ఈ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీల్లో టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు వై.డి.రామారావు, రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.వి.సత్యన్నారాయణ, రాష్ట్ర కోశాధికారి పి.తవిటయ్య, జిల్లా ఒలింపిక్ సంఘ కార్యదర్శి ఎం.సాంబమూర్తి, రాష్ట్ర వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ముఖ్య సలహాదారులు పి.సుందరరావులు పర్యవేక్షించగా స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య, హరిబాబు, డి.రామారావు, పద్మలోచనలతో పాటు పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడలను ఆడించారు.

ఎండియు ఆపరేటర్ల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రజలకు సకాలంలో నిత్యవసర సరుకులు అందిస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వార్తలుగా పనిచేస్తున్న ఎండియు ఆపరేటర్ల అభినందనీయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లే కిరణ్ కుమార్ అన్నారు. ఎచ్చెర్ల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎండీయూ ఆపరేటర్ల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రౌతు సూర్యనారాయణ ఆధ్వర్యంలో కలుసుకొని తమ సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా రౌతు సూర్య నారాయణ మాట్లాడుతూ ఎచ్చెర్ల నియోజకవర్గం విచ్చేసినందుకు తనను ఘనంగా సత్కరించిన నియోజకవర్గ ఎండియు ఆపరేటర్స్ ధన్యవాదాలు తెలియజేస్తూ అనంతరం ఎమ్మెల్యేతో మాట్లాడుతూ ఒక్కో వాలంటీరు 50 ఇళ్ల పరిధిలో మాత్రమే సేవలందిస్తున్నారని, అదే ఒక ఎండియూ ఆపరేటరు1500నుండి 2000 ఇళ్లకు నిత్యవసర సరుకులు అందిస్తున్నట్టు తెలిపారు. నిత్యం ప్రజలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను వారికి సకాలంలో అందేటట్టు కీలకపాత్ర పోషిస్తున్నట్టు వివరించారు. ఆరు నెలలుగా ఎదుర్కొంటున్న సమస్య డబల్ థంబు విషయంపై ప్రజలలో ఎండియు వ్యవస్థ పైన ప్రభుత్వం పైన వ్యతిరేకత వస్తుందని ఆ సమస్యను పరిష్కరించే దిశగా ప్రజాప్రతినిధులుగా తమ దృష్టికి తీసుకురావడం జరుగుతుందని యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా సమస్య పరిష్కరించి దిశగా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే కిరణ్ మాట్లాడుతూ ఎండియూ ఆపరేటర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ముఖ్యమంత్రిని కలిసే అవకాశాన్ని మీ యూనియన్ కి వచ్చేలా చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎచ్చెర్ల నియోజకవర్గం సంబంధించిన మండలాలు రణస్థలం, ఎచ్చెర్ల, లావేరు, జి సిగడం మండల ప్రెసిడెంట్ అప్పలనాయుడు, దామోదర్, విశ్వనాథ్, రవి, నియోజకవర్గంలో ఉన్న ఎండి ఆపరేటర్స్ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రాజకీయ పార్టీలు అందించే వినతులు, ఫిర్యాదులు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, జనవరి 22న ఓటర్ల తుది జాబితా విడుదల చేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో 26వ వారపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి, టిడిపి, బిజెపి, బిఎస్పి ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు పై విధంగా స్పందించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం పూర్తి స్థాయి ఓటర్ల తుది జాబితాను జనవరి 22న విడుదల చేస్తామని, ఫారం 6, 7, 8 లకు సంబంధించిన తుది పరి శీలన పూర్త యిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఎన్నికల నిబంధనలు తుచా తప్పక పాటించడం జరుగుతుందని, డిసెంబర్ 09, 2023 తరువాత వచ్చిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోవడం జరగదన్నారు. తక్కువ సమస్యలు ఉన్నాయని వాటిని త్వరలోనే పరిష్కరించడం జరుగు తుందన్నారు. బియల్ఓ స్థాయిలో రాండంగా దరఖాస్తులు పరిశీలించడం జరిగిందన్నారు. ఎటువంటి పొరపాట్ల జరిగినా వాటిపై పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. క్యాండిడేట్ హ్యాండ్ బుక్ ఈసిఐ వెబ్సైట్లో ఉందు బాటులో ఉందన్నారు. ఈ నెల 12వ తేదీ నాటికి అన్ని అన్ని స్థాయిల్లో క్లైములకు పరిష్కారం లభిస్తుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరినట్టుగానే డబుల్ ఎంట్రీ, పోలింగ్ బూత్ లు తదితర అంశాలపై నివేదిక అందజేస్తా మన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, రౌతు శంకరరావు (వైయ స్సార్సీపి), పిఎంజె బాబు (టిడిపి), ఎల్ సోమేశ్వర రావు (బీఎస్పీ), పసుపులేటి సురేష్ బాబు సింగ్ (బిజెపి), సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాశరావు తదితరులు హాజరయ్యారు.

కోటబొమ్మాళి రైల్వే స్టేషన్లో ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ను నిలుపుదల చేయాలి

రైల్వే మంత్రికి సామాజిక కార్యకర్త అప్పన్న లేఖ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాలి మండలంలో కల కోటబొమ్మాలి రైల్వే స్టేషన్‌లో ఇంటర్సిటీ ఎక్ప్రెస్ రైలు (18525) నిలుపుదల చేయాలని బోరుభద్ర గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గొనపు అప్పన్న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. కరోనా ముందు కోటబొమ్మాలి రైల్వే స్టేషన్‌లో బ్రహ్మపురా నుచి విశాఖ పట్నం వెళ్లే ఎక్ప్రెస్ రైలు నిలుపుదల చేసే వారిని, కరోనా కారణంగా రైలు రాకపోకలు కొంతకాలం రద్దు చేస్తారని, కరోనా ముగిసిన తర్వాత రైలు నిలుపుదల చేయకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. కోటబొమ్మాళి రైల్వే స్టేషన్ కు పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రయాణీకులు నిత్యము రాకపోకలు జరుగుతుంటారని, రైలు రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని లేఖలో పేర్కొన్నారు. కరోనా అనంతరం బ్రహ్మపుర విశాఖపట్నం మధ్య నడిచే ఇంటర్సిటీ రైలు ను కోటబొమ్మలలో నిలుపుదల చేయడం లేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి తో పాటు విశాఖపట్నం రైల్వే డిఆర్ ఎం కు లేఖ రాశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రయాణికుల సౌకర్యార్థమై కోటబొమ్మలి రైల్వే స్టేషన్ లో రైలు నిలుపుదల చేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

బాల్యవివాహాలు వల్ల అనర్థాలు ఎన్నో : ఏపీఓ గోవింద్

విశాలాంధ్ర - కవిటి : బాల్యవివాహాలు వల్ల ఎన్నో అనర్థాలు అని ఏపీఎం గోవింద్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రమైన కవిటి వెలుగు ఆఫీసులో ఏపీఎం గోవింద్ అధ్యక్షతన వెలుగు గ్రామైక్య సంఘాల అధ్యక్షులకు బాల్య వివాహాలు నిర్మూలన, బాల్య వివాహాల నిషేధిత చట్టం-2006, భేటి భచవోబేటిపడవో కార్యక్రమంలో బాగంగా జెండర్ వివక్షత గూర్చి బాల్య వివాహాలు వలన కలుగు నష్టాలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గ్రామ స్థాయిలో బాలల రక్షణ కమిటీల ద్వారా పొదుపు సంఘ సభ్యులు బాల్య వివాహాలు నిలుపుదల అవగాహన సదస్సులు గురించి జిల్లా బాలల రక్షణ విభాగం నుండి న్యాయ పరిరక్షణ అధికారి శ్రీతాలే లక్ష్మణ, సామాజిక కార్యకర్త డి.మధుర మీనాక్షి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య కార్యవర్గ సభ్యులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్యరాముని అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం సీతన్నపేట గ్రామంలో భగవద్గీత ప్రచారకర్త, ప్రవచన కారులు సనపల కరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం రామ భక్తుల చేతులు మీదుగా అయోధ్యరాముని అక్షతల పంపిణీ కార్యక్రమం రామనామ నినాదాలతో కోలాహలంగా ప్రారంభ మైనది. ఈ సందర్భంగా వీధిల్లో రామకీర్తనలు, భజనలతో ఊరేగింపుగా సాగుతూ ప్రజలతో మాట్లాడారు. ఈ అక్షింతలను 22వ తేదీ వరకు ఇంట్లో దేవుని మందిరంలో పెట్టి ఆ రోజున దేవుని వద్ద మూడు, గుమ్మం ముందు రెండు దీపాలను వెలిగించి అక్షింతలు తలమీద వేసుకోవాలని భక్తులకు వివరించారు. ఈ అక్షింతలు వేసుకోవటం వల్ల పెళ్లి కాని వారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఈ అక్షింతలు వారిపై చల్లడం ద్వారా వారికి అంతా మంచి జరుగుతుందని, అందరూ శ్రీరాముని కృపాకటాక్షాలకు పాత్రులవ్వగలరని వారు పిలుపు నిచ్చారు.

జిల్లాలో జగనన్న తోడు 17,600 లబ్ధిదారులకు రూ.1862.18 లక్షలు

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. గురువారం జగనన్న తోడు, ఫేస్-8 ఋణాల పంపిణీ మరియు లబ్ధిదారులకు వడ్డీ జమ కార్యక్రమాన్ని ఆయన వర్చ్యువల్ విధానంలో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు. జిల్లా స్థాయిలో కార్యక్రమం జిల్లా కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జగనన్న తోడు 2022-23 ఆర్థిక సంవత్సరం ఫేస్-8 ఋణాల పంపిణీ, లబ్ధిదారులకు వడ్డీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని చెప్పారు. జిల్లాలో 17 వేల 600 లబ్ధిదారులకు 1862.18 లక్షల రూపాయలు, అలాగే ఋణలు తీసుకున్న 24,740 లబ్ధిదారులకు రూ. 52.18 లక్షలు వడ్డి జమ చేయనున్నట్లు వివరించారు. సకాలంలో చెల్లించిన వారికి ఏటా మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకూ వడ్డీలేని రుణాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు నమూనా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పాతపట్నం శాసన సభ్యులు రెడ్డి శాంతి, డిఆర్డిఎ పిడి విద్యాసాగర్, ఎల్.డి.ఎం ఎం.సూర్య కిరణ్, మెప్మా పిడి కిరణ్ కుమార్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత స్వేచ్ఛను సంరక్షించాలి : మాజీ మంత్రి గుండ



విశాలాంధ్ర - అరసవల్లి : ప్రపంచ వ్యాప్తంగా రాజరికాలు, డిక్టేటర్స్,టోటెలిటేరియన్ టైప్ ఆఫ్ గవర్నమెంట్స్ స్థానంలో ప్రజాస్వామ్య పరిపాలన ఎక్కువ దేశాల్లో రావడానికి కారణం వ్యక్తిగత స్వేచ్ఛ సంరక్షించాలని మాజీ మంత్రి గుండ అప్పల సూర్య నారాయణ తెలిపారు. గురువారం అరసవిల్లిలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. భారత రాజ్యాంగంలో వ్యక్తిగత హక్కుల కోసం ప్రాధాన్యతిస్తూ వాటిని రక్షించడానికి సేపరేషన్ ఆఫ్ పవర్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయం పరిపాలిస్తున్న ప్రభుత్వాలు గుర్తించకపోతే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చెప్పినట్లు రాతియుగం పరిపాలన అనే అభిప్రాయం కలుగుతుందని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా నిర్ధారణ చేసిందన్నారు. "ఫండమెంటల్ రైట్స్ ఆర్ నేచురల్ రైట్స్ విచ్ కెనాట్ బి యాబ్రికేటెడ్ ఆర్ ఎబ్రిడ్జ్,," అనే విషయం కూడా దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మీద పెట్టిన కేసులు విషయంలో కనీస ఆధారాలు లేకుండా (ప్రైమా ఫేసి లేని) కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. పై విషయంలో హైకోర్టు స్పందించి ముందస్తు బెయిల్ ఇవ్వడం చూస్తే ప్రజాస్వామ్యాన్ని రక్షించడమేనని చెప్పారు.

లాంఛనంగా ప్రారంభమైన జగనన్న సంక్రాంతి సంబరాలు

హోరా హోరీగా సాగుతున్న కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : జగనన్న సంక్రాంతి సంబరాల లో భాగంగా వైసీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరరావు మాష్టారు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రెసిడెంట్ యంవి రమణ, రిఫరీ బోర్డు ఛైర్మన్ తిరుపతి రావు మాష్టారు, కబడ్డీ బోర్డు ఛైర్మన్ ఎస్. శ్రీనివాసరావు జిల్లా స్థాయి కబడ్డీ పోటీ లను లాంఛనంగా ప్రారంభించారు. రవికు మార్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి ప్రతిభావంతులైన క్రీడా కారులంతా ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. క్రీడా కారులకు అవసరమైన పూర్తిస్థాయి వసతులన్నీ కల్పించామన్నారు. కళాశాలల్లో శిక్షణను ఇస్తున్న అనుభవజ్ఞులైన ఫిజికల్ డైరెక్టర్లు, పిఈటీల పర్యవేక్షణలో క్రీడలను నిర్వహిస్తున్నామని డా"చింతాడ రవికుమార్ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా భారీ ప్రైజ్ మనీ ఏర్పాటు చెయ్యడంపై క్రీడా కారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అనుభవమున్న నైపుణ్యం గల 16 జట్లు పాల్గొనడం జరిగిందని, పాల్గొన్న ప్రతీ జట్టుకు యూనిఫామ్ కిట్ లు అందజేయడం జరిగిందని రవికుమార్ అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి గా రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు, నాల్గవ బహుమతి రూ.20వేలు, ప్రధానం చెయ్యనున్నామని తెలియజేశారు. ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు చోటు చేసుకోకుండా క్రీడా నిపుణులు, వైద్య బృందం పర్యవేక్షణలో, గ్రామీణ ప్రాంత యువతకు మేలు చేకూర్చే విధంగా ఈ క్రీడలను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని చింతాడ రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రలో అంబావిల్లి జట్టు విజయం



విశాలాంధ్ర - హిరమండలం : గురువారం ఆడుదాం ఆంధ్ర గేమ్స్ లోని క్రికెట్ పోటీలలో మండలంలోని అంబావిల్లి సచివాలయం మరియు పింద్రువాడ సచివాలయం పాల్గొన్నారు. అంబావిల్లి సచివాలయం విజయం సాధించారు. దీంట్లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి మండల సోషల్ మీడియా కన్వీనర్ పొట్నూరు సింహాచలం, లూకాలపు సచివాలయం కన్వీనర్, లూకాలపు ప్రసాద్ ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తు యూవత తోనే రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని క్రీడలు మానసి క ఉల్లాసాన్నిస్తాయని పేర్కొన్నారు.

సంతకాలు సేకరించిన ఎమ్మెల్యే శాంతి...



విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం : గురువారం పాతపట్నం మండలంలోని బూరగాం గ్రామ సచి వాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో బూరగాం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ శ్రేణులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్థులుతదితరులు పాల్గొన్నారు.

నల్లి ధర్మారావుకు పితృవియోగం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : సీనియర్ పాత్రికేయులు, కవి, ఐజేయూ నాయకులు డాక్టర్ నల్లి ధర్మారావు తండ్రి, అర్దలి గ్రామ మాజీ సర్పంచ్, ఆధ్యాత్మిక వేత్త నల్లి కృష్ణంనాయుడు గురువారం వృద్ధాప్య అనారోగ్యం తో తన స్వగృహంలో మృతి చెందారు. కృష్ణంనాయుడు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ మండలం అర్థలి గ్రామ సర్పంచ్ గా సుదీర్ఘ కాలం పనిచేశారు. సొసైటీ అధ్యక్షుని గా కూడా పనిచేశారు. రాజకీయంగా పాలకొండ ప్రాంతంలో ఎందరికో సుపరిచితులు. కృష్ణం నాయుడు మృతి పట్ల జిల్లా లోని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్

విశాలాంధ్ర - కవిటి : క్రీడలతో స్నేహభావం పెంపొందు తుందనీ ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని శిలగాం పంచాయతీలో అల్లేరు క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వ హిస్తున్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎంపీపీ ప్రతినిధి కడి యాల ప్రకాష్ హాజరయ్యారు. గురువారం జరిగిన మ్యాచ్‌లలో సిలగం టీం, కపాసుకుద్ది టీంలు విజయం సాధించాయి. కార్య క్రమం లో ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, సంతోష్ పాల్గొన్నారు.

నేటి నుంచి సోంపేటలో అంతర్‌రాష్ట్ర క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 12,13,14 తేదీల్లో అంతర్‌రాష్ట్ర క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఫ్లడ్ లైట్‌ల వెలుగులో రాత్రి పగలు జరిగే ఈపోటీల్లో ఆంధ్ర ఒడిషా రాష్ట్రాల నుంచి 32 జట్లు పాల్గొంటాయని తెలిపారు. ప్రథమ విజేతకు రూ.40వేలు నగదు ట్రోఫీ అందజే స్తామని తెలిపారు. రెండో స్థానంలో నిలచిన జట్టుకు రూ.20 వేలు నగదు, ట్రోఫి అందజేస్తామని తెలిపారు. నిర్వాహకులు బెనర్జీ, హర్ష, కుర్థా సురేష్, బి. సురేష్, రవి, శ్రీకాంత్, సందీఫ్ తదితరులు గురువారం క్రికెట్ పోటీల బ్రోచర్‌ను విడుదల చేశారు.

బెంతులకు న్యాయం జరిగేలా చూడండి

పిరియా సాయిరాజ్

విశాలాంధ్ర - సోంపేట : ఇచ్ఛాపురం నియోజక వర్గంలో పలు మండలాల్లో నివసిస్తున్న బెంతు ఒరియా ప్రజలకు నేటివిటీ ధృవీకరణ పత్రాలు జారీకి తగిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ జిల్లా కలెక్టర్ శ్రీకేష్‌బాలాజీ లాఠకర్‌ను విజ్ఞప్తి చేశారు. పలువురు వైసీపీ నేతలతో కలిసి గురువారం శ్రీకాకుళంలో కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కంచిలి మండలం అంపురం జంక్షన్‌లో ఆదివారం నిర్వహించే రోజువారీ మార్కెట్‌ను సంరక్షించేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఇచ్ఛాపురం మండలంలో నివసిస్తున్న ముండల కులస్థులకు కులధృవీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, దేవరాజ్‌సాహు, శివ భిసాయి పాల్గొన్నారు.

అధికారుల దృష్టికి ఆక్వా రైతుల సమస్యలు

జెడ్పీటీసీ వసంత రెడ్డి



విశాలాంధ్ర - సంతబొమ్మాలి : ఆక్వా రైతులు సమస్యలు పరిష్క రించా లంటూ సంత బొమ్మాలి మండలం జడ్పి టిసి పాల వసంత రెడ్డి మత్య శాఖ అధికారులు దృష్టికి తీసుకు వెళ్లారు. ప్రస్తుతం ఆకా ్వరైతులు రొయ్యిలకు వైరస్ సమస్యలతో బాధ పడుతున్నారని, అలాగే ఆక్వా రైతులు ఉత్పత్తి చేయిస్తున్న రొయ్యలకు గిట్టుబాటు ధర లేదని దీంతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు గురవు తున్నారని ఆయన మత్స్య శాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు.

సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బందికి నగదు అందజేత

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బందికి మండలం లోని ఉపాధ్యాయ సిబ్బం ది కొంత మొత్తంలో నగదు సేకరించి మండల విద్యా శాఖ అధికారి ధనుంజయ మజ్జి చేతుల మీదుగా అందజేశారు. సమగ్ర శిక్ష అభియాన్ మండలం సిబ్బందికి దాదాపుగా నాలుగైదు నెలల నుండి జీతాలు లేని కారణంగా కవిటి మండలంలోని ఉపాధ్యాయులు స్పందించి 32వేలు రూపాయలను ఎస్ ఎస్ ఏ, జేఏసీ నాయకులు సంతోష్, తులసయ్య లకు ఎంఈఓ ధనుంజయ మజ్జి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.మురళీ ప్రకాష్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు జి జానకిరావు, ఉపాధ్యాయులు రాంబాబు, శరత్, రామకృష్ణ పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలకు నోటీసులు

విశాలాంధ్ర - పోలాకి : గత డిసెంబర్ నెల నుంచి కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో పాల్గొన్న కేంద్రాల నిర్వాహకులు లకు నోటీసులు జారీ చేసినట్లు ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు దుర్గమ్మ తెలిపారు. గురువారం విశాలాంధ్రతో మాట్లాడారు. ఈదులవలస సెక్టర్ పరిధిలో కోడూరు పిన్నింటిపేట ప్రియాగ్రహారం బెలమర గుప్పడిపేట వంటి కేంద్రాలకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. దండు లక్షిపురం సెక్టర్ పరిధిలో విధుల్లో చేరుతామని చెప్పి యూనియన్ ప్రభావంతో సమ్మెలోకి వెళ్తున్నట్లు నేడు కార్యకర్తలు అందరూ విధుల్లో చేరుతున్నట్లు తనకు సమాచారం ఉందని పర్యవేక్షరాలు సోమేశ్వరి తెలిపారు. తమ కోరికలు న్యాయపరమైనవని ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోమని కార్యకర్తలు కోరుతున్నారు.

ఎస్మాను వెంటనే రద్దు చేసి, అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలి

అఖిలపక్ష నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఎస్మాను రద్దు చేయాలని, అంగన్వాడీలకు జీతాలు వెంటనే పెంచాలని అఖిలపక్ష నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు అధ్యక్షతన అంగన్వాడీల పోరాటానికి మద్దతుగా సిపిఎం శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినీల ఫంక్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు తెలుగుదేశం పార్టీ జిల్లాఅధ్యక్షులు కూన. రవికుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, జనసేన పార్టీ జిల్లా నాయకులు పేడాడ. రామ్మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీసవేతనం, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటీ వంటి ఎటువంటి కార్మిక చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా తీవ్రంగా దోపిడీ చేస్తుందని వారు విమర్శించారు. అంగన్వాడీలు అతి తక్కువ వేతనాలతో వారి కుటుంబాలు ఏరకంగా పోషించుకోవాలని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంగన్వాడీలకు ఏమి కావాలో తెలుసుకోకుండా భయభ్రాంతులకు గురిచేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి సరైన ఆర్థిక విధానం లేదని, సమస్యపైనా అవగాహన లేదని విమర్శించారు. 31 రోజులుగా ఆందోళన చేస్తున్నా మంత్రులకు పట్టకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు గత 31రోజులుగా సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి గారు వారి సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని వారు ప్రశ్నించారు. అంగన్వాడీల పోరాటానికి అఖిలపక్ష పార్టీలు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై విధించిన ఎస్మాను తక్షణమే రద్దుచేయాలని, అదే విధంగా అంగన్వాడీల జీతాలను పెంచాలని అఖిలపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. సంక్రాంతిలోపు ఈ డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న అబద్దాలకు అంతు లేకుండా పోయిందని అన్నారు. ఎస్మా ప్రయోగించినా అంగన్వాడీలు పట్టువీడటం లేదంటే వారి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అంగన్వాడీలు అత్యవసర విభాగం అని భావిస్తే ఇన్ని రోజులు ఎందుకు సమస్యను పరిష్కరించలేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆందోళనలు చేస్తుంటే అరెస్టులు చేయడం తెలివితక్కువతనమని విమర్శించారు. సంక్రాంతిలోపు సమ్మెలో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించక పోతే అన్ని పార్టీలు ప్రత్యక్ష ఆందోళనకు దిగడంతోపాటు, రాష్ట్ర బంద్ చేపడతామని హెచ్చరించారు. అంగన్వాడీలపై విధించిన ఎస్మా జీవో నెం:2ను వెంటనే రద్దు చేయాలని వేతనాలు పెంచాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ నాయకులు చాపర సుందర్‌లాల్, సిఐటియు ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, కోశాధికారి అల్లు. సత్యనారాయణ, ఎం ఆదినారాయణమూర్తి, ప్రకాష, ఎం శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనలో విశ్రమించొద్దు : గైనిక్ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్

విశాలాంధ్ర - అరసవల్లి : విద్యార్థులు పట్టుదలతో విద్యనభ్యసించాలని తమ లక్ష్య సాధనలో విశ్రమించవద్దని ప్రముఖ గైనిక్ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ పిలునిచ్చారు. నగరంలోని బాపూజీ కళామందిర్‌లో 102 మంది ప్రతిభ కలిగిన విద్యార్థులకు సిక్కోటు ఎక్సలెన్స్ అవార్డ్స్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువు ప్రాధాన్యతను గుర్తించాలని 18 నుంచి 20 ఏళ్ల వయసులో మీరు ఎంచుకున్న రంగాల్లో ఉన్నతంగా రాణించేందుకు కషి చేయాలని సూచించారు. సమయం చాలా గొప్పదని... ఎవరైతే ప్రణాళికా బద్ధంగా, సమయపాలన పాటిస్తూ ముందుకు సాగుతారో వారు జీవితంలో ఉన్నతులుగా స్థిరపడాలని చెప్పారు. తమ లక్ష్యం మీద ఎవరైనా ఫోకస్ పెడతారో వారు తాము నిర్దేశించిన మార్గాలకు చేరుతారని చెప్పారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు, చెడు అలవాట్లకు, స్నేహితులకు దూరంగా ఉండాలని చెప్పారు. ఆసక్తి, తపనతో ప్రయత్నిస్తే విజయాలు సొంతమవుతున్నాయని అన్నారు. ఓటమిని చూసి ఎవరూ కుంగిపోవద్దని, నువ్వు నిజాయితీ చేసే ఏ ప్రయత్నం వధా కాదన్నారు. ఓటమి గెలుపునకు తొలి మెట్టుగా భావించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు అనవసరంగా ఒత్తిడి గురై ఆత్మహత్యలకు పాల్పడి తల్లిదండ్రులకు కడుపుకోత మిగల్చవద్దని కోరారు. విజయానికి దగ్గర దారులు ఉండవని, కఠోర శ్రమ ఒక్కటే ఉంటుందని చెప్పారు. ప్రతీ రోజూ ఓ అరగంట మీ గురించి మీరు ఆలోచించుకోండని చెప్పారు. మన ప్రవర్తనే మనల్ని విజేతలుగా నిలుపుతుందని, తద్వారా జీవితం బంగారు మయమ వుతుందని చెప్పారు. ప్రతిఒక్కరూ సమాజానికి ఉపయోగడేలా ఎదగాలని దానేటి శ్రీధర్ ఆకాంక్షించారు. 102 మందికి రూ. 3.93 లక్షలు అవార్డు రూపంలో అందజేశారు. ప్రొఫెసర్ గుంట తులసీరావు మాట్లాడుతూ అవకాశాలు అందిపుచ్చుకొని సక్సెస్ వైపు సాగాలన్నారు. డీఈ సుగుణాకర్ మాట్లాడుతూ ఎంత ఎదిగినా తల్లిదండ్రుల రుణం తీర్చుకునేందుకు పిల్లలు ప్రయత్నించాలని కోరారు. ప్రముఖ వ్యాపారవేత్త అంధవరపు ప్రసాద్ మాట్లాడుతూ విద్యనే నమ్ముకుని ఉన్నతంగా ఎదిగిన డాక్టర్ దానేటి శ్రీధర్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. దానేటి శ్రీధర్ తనయుడు డాక్టర్ రూపాంక్ మాట్లాడుతూ విద్య అంటే పుస్తకాల్లో దొరికే చదువు ఒక్కటే కాదని చెప్పారు. మీరు ఎంచుకున్న రంగాల్లో గొప్ప లక్ష్యాలు సాధించే దిశగా ఇష్టంతో చేసే ప్రతీ ప్రయత్నం విద్యేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త జామి భీమశంకర్, సన్ డిగ్రీ కళాశాల డైరక్టర్ జయరాం, గణపతి మాస్టారు, పైడి హరనాథ్, గుడ్ల దామోదర్, వైసీపీ నాయకులు రౌతు శంకర్, నటుకుల మోహన్, ఇండియన్ ఆర్మీ కాలింగ్ డైరక్టర్ బి.వి రమణ, సాయిబాబా పాల్గొన్నారు.

శ్రీకాకుళం ఎంపీ బీసీలకు కేటాయించాలి

ఏపీ బీసీ సంఘం స్టేట్ కన్వీనర్ పీతాని ప్రసాద్

విశాలాంధ్ర - అరసవల్లి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం ఎంపీ, పలాస ఎమ్మెల్యే టికెట్లను బీసీలకే కేటాయించాలని ఏపీ బీసీ సంఘం స్టేట్ కన్వీనర్ పీతాని ప్రసాద్ అన్నారు. నగరంలోని అంబేద్కర్ జంక్షన్‌లో ఉన్న రెవెన్యూ అతిథి గృహంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జనాభాలో 70 శాతంపైగా బీసీలు ఉన్నారని బీసీల హక్కులు, మనోభావాలను పార్టీలన్నీ గౌరవించాలని పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలోనూ సగానికి పైగా బీసీలకు సీట్లు కేటాయించాలని అంశంపై బీసీల ఆత్మీయ సమావేశంలో ఏర్పాటు చేస్తున్నామని ప్రసాద్ పేర్కొన్నారు. స్వతంత్రం వచ్చే 75 సంవత్సరాల దాటుతున్న బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల పక్షపాతిగా గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలో 70 శాతం పైగా బీసీలు ఉన్నారు కాబట్టి బీసీలకు సమస్త స్థానం కల్పించాలని కోరుతున్నామన్నారు. ఈ పరిస్థితుల్లో శ్రీకాకుళం ఎంపీ టికెట్ పలాస ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి దామోదర్, జిల్లా కన్వీనర్ పేడాడ హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

కళారంగం సేవలకు గుర్తింపు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : సాంప్రదాయ సాంస్కృతిక కళారంగంలో మండలంలో టి. బరంపురం గ్రామానికి చెందిన తిప్పన ధనుంజయకు నంది అవార్డు దక్కడం అభినందనీయమని ఎమ్పీపి బోర పుష్ప, ఎం.ఈ.ఓ కె.అప్పారావులు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నంది అవార్డు గ్రహీతకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విభిన్న వాయిధ్య పరికరాలు అలవోకగా వినియోగించగల నేర్పరితనాన్ని సొంతం చేసుకున్న కళాకారునిగా జాతీయ స్థాయిలో రాణించాలని అభిలాషించారు. ఎమ్పీడిఓ కార్యాలయం ఏ.ఓ రామారావు, మాజీ ఎమ్పీపి దక్కత ఏకాంబరి, కారింగి మోహన్ రావు, వి.ఆర్.ఓ ఉప్పాడ రాజు, మండల వైసిపి అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖర్, వైస్ ఎంపీపీ వివేకానంద, ఎంపీటీసీ పిట్ట హేమలత, ఆశీ మందాకిని, శాడి కాంచనమ్మ, సర్పంచ్‌లు నర్తు ప్రసాద్, ఇసురు తులసి రామ్, గుజ్జు ఢిల్లీరావు, నీలాపు సారధి, కారింగి త్రినాథ్, బుడ్డేపు త్రినాథ్, దక్కత నూకయ్య, తిప్పన నాగరాజు, రాంపత్ని చిట్టి బాబు, ఆశి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య నియమాలు పాటించాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రసాయినిక పదార్థాల వినియోగం పెరిగిన తరుణంలో వివిధ రకాల ఆహారాలు తీసు కునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పట్టణ ఎస్సై కె. గోవిందరావు, గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ టి.వి. ప్రదీప్‌లు అన్నారు. పట్టణంలో వి.జె గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఏ.ఆర్.సి సూపర్ స్పెషాలిటీ క్లీనిక్, స్థానిక జె.సి.ఐ సౌజన్యంతో కాలేవ వ్యాధుల నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించింది. గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ ప్రదీప్ ఆధ్వర్యంలో 160మందికి ఫైబ్రోస్ స్కాన్, హెచ్.బి సాగ్ స్క్రీనింగ్, హెచ్.సి.వి, హెపటైటిస్ వంటి ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సైను దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జె.సి.ఐ అధ్యక్ష కార్యదర్శులు టి.షణ్ముఖ్, పవన్‌కుమార్, ప్రేమ్‌సాయి, గోరు డిల్లేసు, వెచ్చా సంతోష్, నవీన్‌కుమార్, పరీద్, స్వరూప్ పాల్గొన్నారు.

బూర్జి కోటేశ్వరరావుకు సాహితీ సంక్రాంతి పురస్కారం

విశాలాంధ్ర - పలాస : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, ఏలూరు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు వై.ఎం.హెచ్.ఎ. హాలులో గురువారం సాహితీ సంక్రాంతి పురస్కారాల కార్యక్రమంలో కాశీబుగ్గ లలిత కళారంజని వ్యవస్థాపకులైన శ్రీ బూర్జి కోటేశ్వరరావుకు తెలుగు సాహిత్య వికాసానికి, పరిరక్షణ కు చేసిన కృషిని గుర్తిస్తూ, సాహితీ అకాడమీ ఛైర్ పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, శ్రీ శ్రీ కళావేదిక అంతర్ జాతీయ ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ మరియు కార్పొరేటర్ శ్రీదేవి చేతుల మీదుగా సన్మానించారు. ఈ పురస్కారం పొందినందుకు శ్రీకాకుళం ఈ వేమన కవితా నిలయం ఆంధ్ర మహమ్మద్ రఫీ, సీనియర్ పాత్రికేయుడు జంధ్యాల శరత్ బాబు, లలిత కళారంజని అధ్యక్షుడు శ్రీ కొత్తపల్లి చిన్నాచారి, సభ్యులు, లైఫ్ ఎక్సలరేషన్ వ్యవస్థాపకులు లింగరాజు నేపక్, మొదలైనవారు హర్షం వ్యక్తం చేశారు.

సీనియర్ సిటిజన్‌లకు ఘన సన్మానం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : పల్లిసారథి మన కుటుంబం సంఘం 5వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ లకు వైసీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. తామాడ ధనరాజ్, రెయ్యి కామేశు, వనమాలి కోదండరావులను సన్మా జబనించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పెద్దలను గౌరవించడం మన సంప్రదాయం అన్నారు. పెద్దలు చూపిన మార్గం అందరికీ అనుసరణీయం అన్నారు. పాశ్చాత్య సంస్కృతి గ్రామీణ వాతావరణం లో మిలితం కావడంతో పిల్లల ప్రవర్తనల పలు మార్పులు వస్తున్నాయి అన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం : టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి బిసిలకు అన్యాయం చేస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా బిసిల పై దాడులు జరుగుతున్నాయని, కేసులు పెడుతున్నా బిసి మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ప్రశ్నించారు. పలాస టిడిపి కార్యాలయం సమీపంలో గురువారం జయహో బిసి సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీలకు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదని, కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లకు కుర్చీ కూడా లేకుండా బీసీలను అవమాన పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంతా జగన్‌పై తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో జగన్ పాలన అధ్వానంగా ఉందని, అందుకు నిదర్శనం అంగన్వాడీలు, పారిశుధ్య కార్మికులు ధర్నా చేస్తుంటే మరో రెండు రోజుల్లో విఆర్ఎ, 108, 104 సిబ్బంది సమ్మె చేసేందుకు సిద్ధం అవుతున్నారన్నారు. పలాస నియోజకవర్గంలో మంత్రి అప్పలరాజు కొండలను మింగేస్తున్నారే తప్ప పలాసలో అభివృద్ధి చేయలేదన్నారు. ఖరీఫ్ లో సాగునీరు అందించలేని పరిస్థితిలో మంత్రి ఉన్నారన్నారు. రైల్వే వంతెన పనులు పూర్తి చేయలేదని, ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులను ఒక్క శాంతమైన చేశారంటూ ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, దువ్వాడ హేంబాబు చౌదరి, టంకాల రవి శంకర్ గుప్తా, బి నాగరాజు, కొవ్వూరు సురేష్ కుమార్, శాసనపురి మురళీ కృష్ణ, అట్టాడ వాసు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.